


నెరవేరిన కల



- బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌కు సీఎం చంద్రబాబు ఆమోదం
- పట్టుపట్టి సాధించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి
- 5 మండలాలతో కొత్త డివిజన్
- ఇప్పటికే జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు
- కర్నూలు జిల్లాలోకి డోన్ విలీనం ఇక లేనట్టే

నంద్యాల/ బనగానపల్లె, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె ప్రజల ఏళ్ల సాకారం ఇప్పుడు నెరవేరబోతోంది. ప్రత్యేక డివిజన్‌గా గుర్తించాలని ఇక్కడి ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తన మార్క్ రాజకీయాన్ని చూపి బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌ను సాధించగలిగారు. కొత్త జిల్లాల పునర్విభజన నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో మర్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల పాటు మరో ఐదు రెవెన్యూ డివిజన్‌లు ఏర్పాటుకు తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకు జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా సమీక్షించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలోని డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బనగానపల్లె, అవుకు. కోవెలకుంట్ల, నంద్యాల డివిజన్ పరిధిలోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలతో కలిపి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌గా రూపాంతరం చెందుతోంది. ఈ మేరకు జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు మంగళవారం సచివాలయంలో సమీక్ష జరిపి ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి గెజిట్ త్వరలోనే వచ్చే అవకాశం ఉంది.

● ఆ ఐదు మండలాలతో...

ఉమ్మడి కర్నూలు జిల్లాగా ఉన్న సమయంలో బనగానపల్లె నియోజకవర్గం నంద్యాల రెవెన్యూ డివిజన్‌లో ఉండేది. గత వైసీపీ హయాంలో కర్నూలు, నంద్యాల జిల్లాల మార్పు సమయంలో కొత్తగా డోన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, నంద్యాల రెవెన్యూ డివిజన్‌లో సంజామల, కొలిమిగుండ్లను చేర్చారు. ఆయితే ఆ సమయంలో చాలా వరకు విమర్శలు వచ్చినా ఏమాత్రం పట్టించుకోలేదని సమాచారం. కూటమి ప్రభుత్వం రాకతో.. జిల్లాల పునర్విభజన అంశం తెరపైకి వచ్చింది. ఇదే క్రమంలో డోన్‌ను కర్నూలు జిల్లాలోకి కలపాలనే ప్రతిపాదనతో పాటు బనగానపల్లెను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే అంశం తెరపైకి వచ్చింది. ఇదే విషయంపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.



మంత్రి బీసీ మార్క్

బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలకు రెవెన్యూ డివిజన్ సమీపంలో లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందని మంత్రి బీసీ గుర్తించారు. ఇదే విషయంపై ఆ ప్రాంత ప్రజలు కూడా మంత్రి దృష్టికి పలుమార్లు తెచ్చారు. దీంతో మంత్రి కూడా ప్రజల సమస్యలు స్థానికంగానే పరిష్కారం కావాలంటే రెవెన్యూ డివిజన్ అందుబాటులో ఉంటేనే మంచిదని భావించి సీఎం చంద్రబాబు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తమ నియోజకవర్గ పరిధిలోని ఆ ఐదు మండలాలతో కలిసి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఏది ఏమైనా కొత్తగా రెవెన్యూ డివిజన్ రావడంలో మంత్రి బీసీ కీలకంగా మారారు. తమ సమస్యలను మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి గుర్తించి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు విశేష కృషి చేశారని ఆ ఐదు మండలాల్లోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అతి త్వరలోనే తమ రెవెన్యూ, తదితర సమస్యలను సుదూర ప్రాంతాలైన డోన్, నంద్యాలకు వెళ్లకుండా సమీపంలోని బనగానపల్లెలోనే పరిష్కరించుకునేందుకు అవకాశం దక్కుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కర్నూలు జిల్లాలో డోన్ విలీనం లేనట్టే

కొత్తగా ఏర్పాటయ్యే బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌లోకి డోన్ పరిధిలోని బనగాన పల్లె, అవుకు, కోవెలకుంట్ల మండలాలు చేర్చడంతో.. డోన్ రెవెన్యూ డివిజన్‌లో కేవలం డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలు మాత్రమే మిగిలిపోయాయి. ఇదిలా ఉండగా డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలోకి విలీనం చేయాలని ఇటీవలి కాలంలో డిమాండ్లు వ్యక్తమయ్యాయి. ఒక దశలో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సైతం కర్నూలు జిల్లాలోకి విలీనం చేయాల్సిందేనని చెప్పిన సందర్భాలు ఉన్నాయి.

మిగతా 6వ పేజీలో

నెలాఖరులోగా పూర్తి చేయండి

హౌసింగ్ పీడీ శ్రీహరిగోపాల్



ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ శ్రీహరిగోపాల్

బనగానపల్లె, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్‌యోజన సర్వేను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్‌ప్రాజెక్టు డైరక్టర్ శ్రీహరిగోపాల్ ఆదేశించారు. మంగళవారం నందవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే త్వరిగ గతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, ఇతర సిబ్బందిని కోరారు. ఇళ్ల కావాలనుకునే వారు ఈనెలాఖరులోగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా సచివాలయాల్లో కొత్త ఇళ్ల కోసం నమోదు చేయించుకోవాలని పీడీ కోరారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇళ్లులేని నిరుపేదలు సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందికి ఆయన పలు సూచనలు గావించారు. బనగానపల్లె మండలంలో ఇంటింటి సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా సిబ్బంది పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ బాలచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆదాయపు పంటలను సాగు చేయండి

● న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్



రైతులతో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

నంద్యాల రూరల్, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): రైతులు నష్టం వాటిల్లే పంటలకు స్వస్తి పలికి కష్టానికి తగిన ఆదాయం వచ్చే పంటలను సాగు చేసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో బాగంగా రెండవ రోజు మండల పరిదిలోని గుంతనాల గ్రామంలో ఇంటింటికి తిరిగి సాగుపై అవగాహన నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఆదాయ పంటలను సాగు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చేకుందుకు కూటమి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లాభసాటి సాగు గురించి రైతులకు వివరించాలని అధికారులకు ఆదేశించారు. భూసార పరీక్షల మేరకు తగిన మోతాదులో ఎరువులు వినియోగించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అదికారి ప్రసాదరావు, ఎంపీడీవో సుగుణశ్రీ, టీడీపీ మండల కన్వీనర్ విశ్వనాధరెడ్డి పాల్గొన్నారు.

12 వేల ఎకరాల్లో అరటి

15 నుంచి ధర పెరిగే అవకాశం: జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు



అరటితోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు

చాగలమర్రి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 12 వేల ఎకరాల్లో అరటి సాగైందని జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు తెలిపారు. మంగళవారం రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా చిన్నవంగలి గ్రామాన్ని సందర్శించారు. రైతులు సాగు చేసిన అరటితోటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అరటి సాగు అధికంగా డోన్, ప్యాపిలి, చాగలమర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం, మహానంది, నంద్యాల, కొలిమిగుండ్ల, బేతంచర్ల మండలాల్లో ఎక్కువగా సాగులో ఉందని అన్నారు. గత నాలుగైదు రోజుల్లో అరటి ధరల్లో వ్యత్యాసం వచ్చి రైతులకు ఇబ్బందిగా ఉందని అన్నారు. మొదటి పంటను మార్కెట్‌లో టన్ను రూ.7 వేలు నుంచి రూ.8 వేలు వరకు కొనే అవకాశం ఉందని అన్నారు. కార్షి తోటలకు రూ.3 వేలు నుంచి రూ.4 వేలు మధ్యలో కొనుగోలు జరుగుతాయని అన్నారు. కార్షి తోటలో ధర తగ్గడానికి ప్రధాన కారణం అధిక వర్షాల వల్ల నాణ్యత సరిగా లేకపోవడమని అన్నారు. రాబోయే రోజుల్లో నంద్యాల జిల్లాలో డిసెంబరు 15 నుంచి జనవరి 15 లోపు ధర పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఉద్యానశాఖ అధికారి దస్తగిరి, ఏవో రంగనేతాజీ, ఉద్యాన సహాయకులు ఫరూక్, వీఆర్వో శారద, రైతులు అనిల్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

దళారులను నమ్మకండి

● ఏపీ టూరిజం అధికారుల హెచ్చరిక



శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల వచ్చే యాత్రికులు తమకు అవసరమగు సేవలను ముందస్తుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే ప్రక్రియలో అప్రమత్తత కలిగి ఉండడమేకాకుండా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వ్యవహారానికి దళారులను నమ్మవద్దని శ్రీశైలం ఏపీ టూరిజం శాఖ అధికారులు హెచ్చరించారు. మంగళవారం హోటల్ మేనేజర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ ఏపీ టూరిజం హరిత రిసార్ట్‌కు ఒక్కటే వెబ్‌సైట్ ఉంటుందని, ఎటువంటి వాట్సప్ నంబర్లు ఉండవని చెప్పారు. బుకింగ్‌కు సంబందించి మధ్యవర్తులు, ఏజెంట్లు లేరని తెలిపారు. సోషల్‌మీడియా ద్వారా ముందస్తుగా ఆన్‌లైన్ నగదు చెల్లింపుల కోసం కోరే వెబ్‌సైట్‌లన్నీ నకిలీవని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలుంటే శ్రీశైలం హరిత రిసార్ట్ అధికారిక నెంబరు 9848152921 ను సంప్రదించాలని కోరారు.

శ్రీశైలం ఈవోగా మరో ఏడాది కొనసాగింపు

ఉత్తర్వులు అందుకున్న శ్రీనివాసరావు

శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల ఆలయ ఈవోగా శ్రీనివాసరావును మరో ఏడాదిపాటు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైల మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు మరో సంవత్సరంపాటు సేవ చేసుకునే భాగ్యం కలిగిందన్నారు. క్షేత్రానికి వచ్చే యాత్రికులకు ఆదిదంపతుల దర్శనాలతోపాటు మౌలిక వసతుల కల్పనలో దేవస్థానం అధికారులు సిబ్బంది సహకరించడంతో సత్ఫలితాలు సాధించిన తీరును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. క్షేత్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేపడతామని తెలిపారు.

రైతన్న అభ్యున్నతి కోసమే పంచ సూత్రాలు

ఎంపీ బైరెడ్డి శబరి



సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి

నందికొట్కూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతన్న అభ్యున్నతి కోసం పంచసూత్రాలను కూటమి ప్రభుత్వం పరిచయం చేస్తోందని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అన్ని రంగాల్లో సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ రంగానికి కూడా సాంకేతికతను జోడించి రైతును లాభాల బాట నడిపేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రైతన్న అభ్యున్నతి కోసం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర చెల్లింపు వంటి ఐదు సూత్రాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ఏ సీజన్‌లో ఏ పంట వేస్తే రైతుకు లాభసాటిగా ఉంటుందన్న విషయాలను వ్యవసాయ అధికారులు సూచిస్తారన్నారు. నాగటూరు ఎత్తిపోతల పథకం విద్యుత్ మోటార్ల మరమ్మతులకు రూ.38 లక్షలు మంజూరు అయ్యాయని వాటిలో ఎంపీ నిధులు రూ.18 లక్షలు ఉన్నాయన్నారు. మరో సారి మోటార్లు అపహరణకు గురి కాకుండా రైతు కమిటీ నాయకులు బాధ్యత వహించాలన్నారు.టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, పోతుల రఘురామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ చాంద్‌భాష, బంగారు వెంకటేశ్వర్లు, అబ్దుల్ సుకూర్, నాగటూరు ఎత్తిపోతల పథకం పంటలు సాగు చేసే రైతులు సత్యంరెడ్డి పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలి



నంద్యాల నూనెపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో సిరిధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పోషక విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కార్తీక్ హాజరయ్యారు. ఈ ఖాదర్‌వలి మాట్లాడుతూ శారీరక, మానసిక వికాసానికి సిరిధాన్యాలు దోహదపడుతాయన్నారు. మిల్లెట్స్‌ను ఆహారంలో చేరుస్తే రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుదల, ఎముకలకు బలాన్నందించడం తదితర లాభాలున్నాయన్నారు. జేసీ కార్తీక్ మాట్లాడుతూ సిరిధాన్యాల్లో ఫైబర్, ప్రోటీన్, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయన్నారు. దాంతో మధుమేహం, గుండె సంబంధిత వ్యాదులను నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌తో పాటు ఎస్‌బీఐ అధికారులు ఖాదర్‌వలిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ సూర్యప్రకాశ్, డీజీఎం హేమ, ఆర్ఏఆర్ఎస్ డైరెక్టర్ డాక్టర్ జాన్సన్, నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిరెడ్డి, మిబుల్స్ వ్యవస్థాపకులు ఏవీ రామ్‌సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షలకు టోకరా

తక్కువ ధరకు బంగారం వస్తుందని...



కర్నూలు క్రైం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తక్కువ ధరకు బంగారం వస్తుందని నమ్మించి రూ.15 లక్షలు కాజేసిన ఉదంతం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులో వచ్చింది. శ్రీనివాస్ అనే వ్యక్తి సంతోష్‌నగర్‌లో బంగారు నగల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈయన జస్ట్ డయల్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోగా.. అందులో ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. తన పేరు మహేష్ అని, హైదరాబాదులో ఉంటానని చెప్పాడు. తాను కర్నూలు పీఎం జ్యువెలరీ దుకాణంలో 15 తులాల బంగారు నగ కొనుగోలు చేశానని, కొంత నగదు చెల్లించానని, ఇప్పుడు ఆ నగ వద్దనకుంటున్నానని, తక్కువ ధరకు ఇస్తానని నమ్మించాడు. దీంతో శ్రీనివాస్ పీఎం జువెలరి షాపుకు వెళ్లి ఆ ఆర్నమెంటును పరిశీలించాడు. ఆ తర్వాత మహేష్ సూచించిన మేరకు రూ.15 లక్షలు నగదును మహేష్ అకౌంటుకు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆ తర్వాత మరోసారి పీఎం జ్యువలరి షాప్‌కు వెళ్లి తాను మహేష్‌కు రూ.15లక్షలు చెల్లించాననీ, ఆర్నమెంటు ఇవ్వాలని కోరాడు. దీంతో ఆ మహేష్ ఎవరో తనకు తెలియదని ఫోన్‌లో సంప్రదించి శ్రీనివాస్ అనే వ్యక్తి వస్తున్నాడని, ఈ ఆర్నమెంటును చూపించాలన్నాడని, అంతకు మించి ఆయన ఎవరో తమకు తెలియదని పీఎం జ్యువెలరీ షాపు నిర్వాహకులు చెప్పారు. దీంతో శ్రీనివాస్ ఖంగుతిన్నాడు. తాను మోసపోయానని గుర్తించి టూటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదోనికి ఎగనామం!



ఆదోని పట్టణం ఏరియల్ వ్యూ


- జిల్లా ఏర్పాటుకు ఒప్పుకోని ప్రభుత్వం
- ప్రజల ఆకాంక్ష పట్టించుకోని రాజకీయ నేతలు
- ప్రత్యేక జిల్లా చేస్తే పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి అవకాశం
- కొరవడిన రాజకీయ నేతల ప్రయత్నాలు
- పెద్ద హరివాణం మండలంతో సరిపుచ్చిన మంత్రివర్గ ఉప సంఘం

కర్నూలు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాల పునర్విభజన ప్రధాన లక్ష్యం పరిపాలన సౌలభ్యం. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు. పశ్చిమ ప్రాంతం పల్లెసీమ ప్రజలు వివిధ పనుల కోసం దాదాపు 100-150 కిలో మీటర్లు దూరంలోని ఉన్న కర్నూలుకు వెళ్లాల్సిందే. ఆదోని కేంద్రంగా జిల్లా చేస్తే కర్నూలు పూర్వవైభవం కోల్పోతుందనే సాకుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాత రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలను కలుపుతూ ఆదోని కేంద్రంగా జిల్లా చేయాలని ప్రజలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్నారు. ఆయితే రాజకీయ నాయకుల నుంచి ఆశించిన మద్దతు కరువైంది. ఫలితంగా మంత్రివర్గ ఉప సంఘం కనీసం పరిగణలోకి కూడా తీసుకోలేదు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాత్రం అప్పుడప్పుడు తన గళం వినిపించారు. మిగిలిన ప్రజా ప్రతినిదులు మంత్రివర్గ ఉప సంఘం వద్ద తమ గళం ఏమాత్రం వినిపించకపోవడంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఆదోని జిల్లా ఆకాంక్ష సాకారం కావాలంటే ప్రజా ఆందోళనకు తోడుగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీసుకు వచ్చినప్పుడే సాధ్యమవుతుంది. గత వైసీపీ హయాంలో చేసి అడ్డగోలు విభజనను సరిదిద్ది ఆదోని జిల్లాను చేసేందుకు మంత్రివర్గం ఉప సంఘం ప్రతిపాదించకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదు

కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతం ఆదోని డివిజన్. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని కేంద్రంగా జిల్లా చేయాలని డిమాండ్ ఈనాటి కాదు. 72-75 ఏళ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత కూడా ఆదోని డివిజన్ కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో ఉండేది. 1952లో భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత బళ్లారి నుంచి ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు ప్రాంతాలను కర్నూలు జిల్లాలో విలీనం చేశారు. ఆ సమయంలో ఆదోని కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి కర్ణాటకలోనే ఉంచాలని ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఈశ్వరయ్యస్వామి, జె.నరసింహమూర్తి ఆచారి, కౌతాళం మండల పరిధిలోని బదినేహాల్‌కు చెందిన రంగన్నగౌడ్, ఎమ్మిగనూరుకు చెందిన వై.గాదిలింగన్నగౌడ్ డిమాండ్ చేసినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. అయితే అప్పట్లో వారి డిమాండ్ సాకారం కాలేదు. 1968-68లో ప్రకాశం జిల్లా ఏర్పటు చేసిన సమయంలో కూడా అనంతపురం జిల్లా గుంతకల్లు, ఆదోని డివిజన్ కలిపి ఆదోని లేదా గుంతకల్లు కేంద్రంగా జిల్లా చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దివంగత టీజీ వసంత గుప్త జిల్లా సమితి అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో కూడా ఈ డిమాండ్ తెరపైకి తెచ్చారు. ఈ తరువాత 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాల విభజనకు కసరత్తు మొదలు పెట్టినప్పటి నుంచి నంద్యాలతో పాటుగా ఆదోని జిల్లా చేయాలని ప్రజలు ఆందోళనలకు దిగారు. ఇలా 72 ఏళ్లుగా ఆదోని జిల్లా కోసం ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు తప్పా పాలకులు ఆలకించడం లేదు.

మిగతా 6వ పేజీలో



సెల్‌ఫోన్ మనిషి జీవితంలో అత్యంత కీలకం.. సెల్ లేనిదే అడుగు ముందుకు వేయని స్థితి. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో సెల్‌ఫోన్ వాడకం ఎక్కువ కావడంతో అధికశాతం దుష్పరిణామాలకే దారి తీస్తోంది. చిన్నారులు మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారు. బాల్యం గాడి తప్పుతోంది. తోటి పిల్లలతో దాగుడుమూతలు, చెమ్మాచెక్క, గోళీలు ఆడుకోవడం మానేసి ఆన్‌లైన్‌లో అత్యంత భయంకరమైన గేమ్స్ ఆడటం మొదలుపెట్టారు. క్రమశిక్షణ నేర్పించాలనుకుంటే పిల్లలు ఏమైపోతారోనని తల్లిదండ్రులు ఆందోళనపడుతున్నారు. ఏది మంచో, ఏది చెడో పిల్లలకు చెప్పడమే మానేశారు. హైస్కూల్‌కు వెళ్లాలంటే సెల్‌ఫోన్ కావాలనే దశకు పిల్లలు చేరుకున్నారు. ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడి అప్పులు చేసి తిరిగి కట్టలేక, పెద్దలకు చెప్పలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలున్నాయి.



బాల్యం.. సెల్‌మయం..!

- సెల్‌ఫోన్ అధిక వాడకంతో దుష్పరిణామాలు
- డిజిటలైజేషన్ పుణ్యమా అని టెక్నో స్కూళ్లు
- సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్న విద్యార్థులు
- ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడుతున్న చిన్నారులు
- తల్లిదండ్రులకు కడుపుకోత

నంద్యాల హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ పుణ్యమా అని బాల్యం గాడితప్పుతోంది. పుట్టిన బిడ్డకు ఆడుకోవడానికి బొమ్మలు ఇవ్వడం మానేసి సెల్‌ఫోన్ చేతిలో పెట్టడం ఎప్పుడైతే మొదలైందో అప్పుడే బాల్యం గాడితప్పిందని అర్థమవుతోంది. ఒకప్పుడు పిల్లలకు అన్నం తినిపించాలంటే చందమామ కథలు చెప్పేవారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ ఇస్తేకాని అన్నం తినే పరిస్థితిలేదు. తల్లిదండ్రులు సైతం పిల్లల కోరికలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. డిజిటలైజేషన్ పుణ్యమా అని ఎల్‌కేజీ నుంచి టెక్నోస్కూల్స్ అంటూ పిల్లలను టెక్నాలజీ వైపు నడిపిస్తూ యంత్రాల మాదిరిగా తయారుచేయడం పాఠశాల యాజమాన్యాలకు అలవాటైంది. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులంటే భయంలేదు. పెద్దలంటే గౌరవం లేదు. ర్యాంక్‌లే లక్ష్యంగా విద్యాసంస్థలు పోటీపడు తున్నాయి.

బరితెగించే అలవాట్లు నేర్చుకోవడం..

తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని బాల్యంనుంచే పిల్లలు బరి తెగించే అలవాట్లు నేర్చుకోవడం ప్రారంభమైంది. ఇదిలా ఉండగా ఉన్నత చదువుల్లో విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండా ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతూ అటు చదువుకో లేక ఇటు ఆర్థికంగా నష్టపోయి తల్లిదండ్రులకు తీవ్ర క్షోభను కలిగిస్తున్నారు. కాలేజీ లో ఫీజుల సాకుతో డబ్బులు వేలకు వేలు ఫోన్‌పే ద్వారా తల్లిదండ్రుల నుంచి వేయించుకొని జల్సాలు చేస్తున్నారు. సాధారణ కుటుంబాలు పిల్లల చదువు కోసం అప్పులు చేసి పిల్లలు ప్రయోజకులు కాకపోగా ఆర్థికభారాన్ని తల్లిదండ్రులపై పెట్టడంతో తల్లిదండ్రులు సైతం ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు లేకపోలేదు. ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా స్నేహితులతో అప్పులుచేసి తిరిగి కట్టలేక తల్లిదండ్రులకు చెప్పలేక ఆత్మహత్యచేసుకున్న సంఘటనలు ఉన్నాయి.





ఇలా చేస్తే కొంతమేర నివారించవచ్చు

- పిల్లల చదువుల కోసం ఖర్చుపెడుతున్న తల్లిదండ్రులు పిల్లలకు ఎక్కువగా డబ్బులు ఫోన్‌పే ద్వారా వేయకుండా ఉండాలి. వేసిన డబ్బులకు పిల్లలను లెక్కచెప్పమని అడగాలి.
- పిల్లలు సెలవులకు ఇంటికి వచ్చినపుడు సెల్‌ఫోన్లను పరిశీలించాలి. చిన్నపిల్లలైతే సాధ్యమైనంతవరకు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలి. అందుకు ప్రత్యామ్నాయంగా ఏదోరీతిలో పిల్లలను ప్రోత్సహించాలి.
- ఆటలు, స్నేహితులతో కలిసి ఆడుకునేలా ప్రోత్సహిస్తే దుష్పరిణామాలు చోటుచేసుకొనే అవకాశాలుండవు. పిల్లవాడి ప్రవర్తనలో తేడాలు గమనించి కౌన్సెలింగ్ చేస్తే చెడు అలవాట్ల నుంచి దూరమయ్యే అవకాశం ఉంటుంది.
- పిల్లల భవిష్యతు కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చెమటోడ్చి నానా అవస్థలుపడుతున్నారు. స్నేహితుల సహవాసంతో చెడుదారి పట్టకుండా నిగ్రహం కలిగి ఉండి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి. ప్రస్తుతం సమాజంలో ఆన్‌లైన్ గేమ్‌లు యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వీటికి దూరంగా ఉంటేనే యువత భవిష్యత్‌లో రాణించగలుగుతారు. అంతేకాకుండా ఎంచుకున్న లక్ష్యంవైపు సాగుతూ సమాజానికి ప్రయోజకుడు అయ్యే అవకాశం ఉంది.

ఆదోనికి ఎగనామం!

(5వ పేజీ తరువాయి)

తాజా కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలు, డివిజన్లు, మండలాల పున ర్విభజనకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడంతో ఆదోని జిల్లా ఏర్పాటుపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. అయితే ప్రజల ఆకాంక్ష, ఆశలు అడియాశలుగా మారాయి.

జిల్లా డిమాండ్ ఎందుకంటే..

- ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం నియో జకవర్గాలు జిల్లా కేంద్రం కర్నూలుకు దూరంగా ఉండడమే కాకుండా అభివృద్ధి దూరంగా ఉన్నాయి. నిత్యం కరువు, వలసలతో గ్రామీణ ప్రజలు తల్లడిల్లుతున్నారు. ముఖ్యంగా మెజార్టీ పల్లెసీమలు తాగునీటి కోసం తల్ల డిల్లాల్సిన దైన్యపరిస్థితి ఉంది. అదే ఈ ప్రాంతమే ఓ జిల్లాగా ఏర్పడితే అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతాయి.
- జిల్లా కేంద్రానికి 100-150 కిలో మీటర్ల దూరంలో ఉండడంతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ సహా జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉంటుంది. అత్యవసరం, ప్రభుత్వ ఆదేశాలు ఉంటే తప్పా ఆయా శాఖల అధికారులు పర్యవేక్షణకు రావడం లేదని అంటున్నారు. కొన్ని శాఖల అధికారులు నెలలో ఒకటి రెండు రోజులు కూడా వచ్చిన దాఖలాలు లేవని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే ఆదోని జిల్లా అయితే.. జిల్లా కేంద్రం నుంచి ఏ గ్రామానికి వెళ్లాలన్నా గంటకు మించి సమయం పట్టదు. దీంతో పర్యవేక్షణ పెరిగి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పాలన అందుతుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా ప్రాతిపదికన అభివృద్ధి అజెండా చేపడితే ఆదోని ప్రాంతం కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామిక, వాణిజ్య పరంగా రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదో నికి మళ్లీ పూర్వవైభవం వచ్చే అవకాశం లేకపోలేదు.
- ఎమ్మిగనూరు జెర్సీ పశుక్షేత్రం పరిధిలో దాదాపు 1,500 ఎకరాలకు పైగా పశుసంవర్ధక శాఖకు చెందిన ప్రభుత్వ భూములు నిరుపయో గంగా ఉన్నాయి. ఈ ప్రాంతం జిల్లా అయితే పారిశ్రామికంగా, జాతీయ విద్యా సంస్థలు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుంది. ఒకే వేళ జిల్లా స్థాయి పరిపాలన కార్యాలయాలు ఏర్పాటుకు కూడా అనుకూలంగా ఉంటుంది.
- రాజకీయ అభివృద్ధి కూడా సాధ్యమే. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆదోని జిల్లా నుంచి ఒకరు మంత్రివర్గంలో ఉంటారు. ఐదు నియోజ కవర్గాలే కావడంతో అభివృద్ధికి నిధుల సమస్య కొంతవరకు తీరుతుంది. అంతేకాదు భవిష్యత్తులో విశ్వవిద్యాలయం సహా కేంద్ర, రాష్ట్ర విద్యా సంస్థలు కూడా ఏర్పాటు చేసేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

అడిగింది జిల్లా.. ఇచ్చింది మండలం!



ఆదోని జిల్లా సహా ఆదోని నియోజక వర్గానికి ఆదోని, ఆదోని అర్బన్, పెద్దతుంబళం, పెద్దహరివాణం నాలుగు మండలాలుగా విభజించాలని ఇక్కడి ప్రజలు ప్రధానంగా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మంత్రివర్గ ఉప సంఘానికి వినతి ప్రతం ఇచ్చారు. నాలుగు మండలాల ఏర్పాటు ఆవశ్యకతపై పక్కా వివరాలు, అంకెలతో పాటు నివేదికలు ఇచ్చారు. పెద్దహరివాణం మండలం ఒక్కటే ఏర్పాటుకు మంత్రి వర్గం నివేదిక ఇచ్చింది. ఇప్పటికైనా ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా సీఎం చంద్రబాబును ఒప్పించి ఆదోని జిల్లా సహా ఆదోని నియోజకవర్గం కనీసం మూడు మండలాలుగా విభజించేలా ప్రయత్నాలు చేయాలని పలువురు కోరుతున్నారు.

తూకాల్లో భారీ మోసం

● లీగల్ మెట్రాలజీ అధికారుల దాడుల్లో బట్టబయలు



తూకాల్లో తేడాలను గుర్తిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వర్షాల వల్ల పంట దిగుబడి తగ్గడంతో పాటు ధరలు కూడా నామమాత్రం కావడంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. మరో వైపు వ్యాపారులు తక్కువ తూకాలతో రైతులను మోసగిస్తున్నారు. ఈ వ్యవహారంపై లీగల్ మెట్రాలజీ విభాగం అధికారులు విస్తృతంగా తనిఖీలు చేసి అక్రమాలను అరికట్టాలని కలెక్టర్ డా. సిరి ఆదేశించారు. ఇందులో భాగంగా మంగళవారం లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎం. రాముడు, కర్నూలు ఇన్‌స్పెక్టర్ ఎన్ఎండీ గౌస్, వారి సిబ్బంది బుధవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ధాన్యం, మొక్కజొన్న, పత్తి వ్యాపారుల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నిడ్జూరులో మొక్కజొన్న కమిషన్ ఏజెంట్ రాజు, సీ. బెళగల్‌లో శ్రీలక్ష్మినరసింహ స్వామి ట్రేడర్స్ ఆస్పరి మండలంలో బినిగేరి గ్రామంలో మునెప్ప, పత్తి వ్యాపారి, అదే విధంగా ఆదోని మండలంలో సదాపురం గ్రామంలో పత్తి వ్యాపారి శరత్‌బాబు, ఎస్‌వీఎల్‌పీ జిన్నింగ్ ఫ్యాక్టరీ యజమానితో పాటు ఆదోని మండలంలో ఓంసాయిరాం కాటన్ మర్చంట్, అదే విధంగా ఆదోనిలోని ఈరన్న కాటన్ సాకార్ మిల్లులో పెద్ద ఎత్తున వ్యాపారులు రైతులు తెచ్చిన పత్తికి తక్కువ తూకాన్ని చూపి అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శ్రీరాములు తెలిపారు. వీరు పంట ఉత్పత్తులను తూకం వేసే యంత్రాలకు రీస్టాంపింగ్ గడువు వెరిఫికేషన్ దాటినవని గుర్తించి సెక్షన్ 8/20 ప్రకారం మూడు కేసులు నమోదు చేసి రూ.14వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రతి వ్యాపారి ఖచ్చితంగా తమ తూకం యంత్రాలను లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే పరీక్షించి ముద్ర వేయించుకోవాలని వ్యాపారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. అదే విధంగా రైతులు తాము అమ్మకానికి వెళ్లే సమయంలో తప్పుడు తూకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, లేకపోతే నష్టపోతారని అవగాహన కల్పించినట్లు శ్రీరాములు తెలిపారు.

క్రీడా పాఠశాలల ప్రవేశానికి ఎంపికలు

శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : క్రీడా పాఠశాలలో ప్రవే శాలు పొందాలనుకునే గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సదవకాశం కల్పి స్తున్నట్లు శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్ చెప్పారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో గల గిరిజన గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, మినీగురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాలల నుంచి ధృవీ కరణ పత్రంతో హాజరుకావలని అన్నారు. స్పోర్ట్స్ సెలక్షన్ బాలురకు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల పీటీజీ 27న ప్రకాశం జిల్లా ఎర్రగుండపాలెంలో, బాలికలు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పీటీజీ ఈనెల 28న మహానందిలో హాజరుకావాలని పేర్కొన్నారు.

ఐటీడీఎలో సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సివిల్ సర్వీ సెస్ మరియు సివిల్ ప్రిలిమ్స్ మెయిన్స్ పరిక్షలలో రాణిచేందుకు తగిన శిక్షణను గిరిజన విద్యార్థులకు ఇచ్చేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు శ్రీశైలం ఐటీడీఏ అధికారులు వెల్లడించారు. ప్రధానంగా జిల్లావాసులైన ఎస్టీ విద్యార్థులు రెగ్యులర్ డిగ్రీ కలిగిఉండి, కుటుంబ వార్షిక ఆదాయం ఎనిమిది లక్షలకు మించకుండా ఉండాలని సూచించారు. డిసెంబరు 10వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని అన్నాం

పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్లు అందజేయండి

● ఎస్ఏవో చిన్నరాఘవులు

కల్లూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యుత్‌శాఖలో పెన్షనర్లు డిసెంబరు లోపు లైవ్ సర్టిఫికెట్లు అందజేయాలని సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్(ఎస్ఏవో) చిన్నరాఘవులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మొత్తం 1,408 మంది పెన్షనర్లు ఉన్నారని వివరించారు. ఆయా డివిజన్లు, కర్నూలు సర్కిల్ కార్యాల యంలో డ్రాయింగ్ ఆఫీసర్‌కు పాన్, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, నూతన ఫొటోలు అందజేయాలని ఆయన కోరారు.

దగాపడ్డ మొక్కజొన్న రైతు

- రైతుల నడ్డి విరుస్తున్న వ్యాపారులు
- మొక్కజొన్న ధర పతనం
- రోజు రోజుకూ తగ్గుతున్న ధర
- కొనుగోలు కేంద్రాలు లేక నష్టపోతున్న రైతులు



ధర లేక నష్టపోయామంటూ మొక్కజొన్నను చూపుతున్న రైతులు

చాగలమర్రి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర కరువైంది. రోజు రోజుకూ ధర తగ్గుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యాపారులు రోజుకో ధరను నిర్ణయిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు అడిగిన ధరకే రైతులు పంటలను విక్రయిస్తున్నారు. ఇటీవలి వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రంగు మారుతుందనే భయంతో వ్యాపారులు ఎంత ధరకు అడిగితే అంతకు రైతులు అమ్మేస్తున్నారు. వర్షాల వల్ల రైతులు మొక్కజొన్న పంటను ఆలస్యంగా కోస్తున్నారు. నెల రోజుల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఇటీవల వాతావరణంలో మార్పు వచ్చి వెల్లడి ఇవ్వడంతో రైతులంతా ఒకేసారి మొక్కజొన్న కోతలు ముమ్మరం చేశారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు ఇష్టం వచ్చిన ధరకు అడుగుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది.



చాగలమర్రిలో మొక్కజొన్న ధాన్యం తూకం వేస్తున్న వ్యాపారులు

● జిల్లా పరిధిలో ఇలా..

జిల్లాలో 28 మండలాల పరిధిలో 54,150 హెక్టార్లు మొక్కజొన్న సాధారణ సాగు కాగా 55,400 హెక్టార్లలో సాగు అయింది. ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిధిలో 9,334 హెక్టార్లు, బనగానపల్లె 7,766, నంద్యాల 1,202, డోన్ 1,735, నందికొట్కూరు 28,465, శ్రీశైలం 5,580, పాణ్యం, గడివేముల 1,340 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేశారు.

● దళారులకే విక్రయిస్తున్న రైతులు

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2,400 ప్రకటించిన వ్యాపారులు మాత్రం రూ.1,700 నుంచి రూ.1,800 కొనుగోలు చేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. 3 నెలల క్రితం రూ.1,900 నుంచి రూ.2,200 ధరతో వ్యాపారులు కొనుగోలు చేశారు. వర్షాలు కురవడంతో రోజు రోజుకూ ధర తగ్గిస్తూ వచ్చారు. ప్రస్తుతం రూ.1,500 నుంచి రూ.1,800 అడుగుతున్నారు. ప్రైవేటు వ్యాపారులు రోజుకు ఒక ధరను నిర్ణయించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.



తుఫాన్ హెచ్చరికతో రైతుల్లో ఆందోళన

అకాల వర్షాలు, తుఫాన్‌ల కారణంగా ధాన్యం తడిసిపోకుండా కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. గత రెండు రోజుల నుంచి మేఘాలు కమ్ముకోవడంతో రైతులు ఆరబోసిన మొక్కజొన్నలు వర్షం వచ్చి ఎక్కడ తడిసిపోతాయోనని ఆందోళన చెందుతున్నారు. రైతులు ధాన్యం కొనుగోలు చేయాలంటూ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. వ్యాపారులు రోజు రోజుకూ ధర తగ్గిస్తుండటంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

ప్రకటనలకే పరిమితమైన కొనుగోలు కేంద్రాలు

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తుందో చెప్పడం లేదు. రైతుల నుంచి ధాన్యం కొంటామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆచరణలో అది కనిపించడం లేదు. జిల్లా జాయింట్ కలెక్టర్ మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కోసం తమ పేర్లను ఆర్‌కే కేంద్రాల్లో రిజిస్టర్ చేసుకోవాలని ప్రకటించి 10 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఆర్ఎస్‌కేలో పేర్లను రిజిస్టర్ చేయడం లేదు. ప్రభుత్వం నుంచి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తమకు అనుమతి రాలేదని అధికారులు చెబుతున్నారు. రైతుల నుంచి వ్యాపారులు మొక్కజొన్నలు కొన్నాక ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



ఆరెకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలతో దిగుబడి తగ్గి నష్టపోయా. చేతికి వచ్చిన పంటకు గిట్టుబాటు కావడం లేదు. క్వింటం రూ.1,700 వ్యాపారులు అడుగుతున్నారు. ఈ ధరకు విక్రయిస్తే పెట్టుబడి కూడా చేతికి రాదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి.

-అబ్దుల్లా, రైతు, చాగలమర్రి

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలి. పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేక నష్టపోయాం. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి.

- ఉసేన్‌బాషా, రైతు, చాగలమర్రి



తుఫాన్ ప్రభావంతో ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుతున్న రైతులు

నెరవేరిన కల

5వ పేజీ తరువాయి

అయితే డోన్‌ను కర్నూలు జిల్లాలో కలపాలనే అంశంపై మాత్రం ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలో డోన్‌ను కలిపే యోచనలో ప్రభుత్వం లేదని స్పష్టమైంది.

కొత్త రెవెన్యూ డివిజన్‌పై నివేదిక



బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశాలపై ప్రభుత్వం నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. దీంతో సమగ్ర రిపోర్టును తయారు చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్(గెజిట్) స్పష్టత వస్తుంది. ఇదివరకే చాలాసార్లు ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి పలు అంశాలపై వివరించాం. ఏది ఏమైనా కొత్త రెవెన్యూ డివిజన్ రావడం శుభపరిణామం. - **రాజకుమారి, కలెక్టర్, నంద్యాల జిల్లా**

ప్రజలకు స్థానికంగానే సేవలు



కొత్త రెవెన్యూ డివిజన్ అంశంపై పలుమార్లు సీఎంను కలిసి విన్నవించాను. నియోజకవర్గ ప్రజలకు స్థానికంగా రెవెన్యూ డివిజన్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి కృషి చేశాను. భవిష్యత్‌లో నియోజకవర్గ ప్రజలకు మరింతగా సేవలందించేలా అన్ని విధాలుగా కృషి చేస్తాను. ఒక్కమాటలో చెప్పాలంటే.. కొత్త రెవెన్యూ డివిజన్ రావడంతో ఐదు మండలాల ప్రజలకు స్థానికంగానే ఎక్కువగా సమస్యలు పరిష్కారం కావడం.. స్థానికంగా సేవలందించేందుకు అవకాశం కలుగుతుంది.

● మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరి డిబార్

కర్నూలు అర్బన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలలో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ డా.ఎస్. వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ(ఆర్‌యూ) పరిధిలోని 27 పరీక్షా కేంద్రాల్లో 7,342మంది దరఖాస్తు చేసుకోగా 6,824 మంది హాజరై పరీక్షలు రాశారని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నంద్యాల-1, ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో-1 విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు స్క్వాడ్ బృందాలు గుర్తించి డిబారు చేశారన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పని చేస్తున్న గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు లభించాయి. ఈ మేరకు 54 మంది గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పిస్తూ కలెక్టర్ డా. సిరి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ బుధవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు వీరి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి, స్థానాలు కేటాయించనున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- రూ. 10 లక్షల అప్పు


సోమేశ్వరరెడ్డి(ఫైల్)

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండలం ఎన్నెకండ్ల గ్రామానికి చెందిన సోమేశ్వరరెడ్డి(58) అనే రైతు అప్పుల బాధ తాళలేక మంగళవారం సాయంత్రం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన సోమేశ్వరరెడ్డికి మూడు ఎకరాల భూమి ఉంది. ఐదారేళ్లుగా మరి కొంత భూమిని కౌలుకు తీసుకొని పత్తి, ఉల్లి, మిరప పంటలను సాగు చేస్తున్నాడు. అయితే వ్యవసాయం కలిసి రాక పంటలు అంతంత మాత్రమే పండాయి. సాగు ఖర్చు కూడా చేతికి రాలేదు. దాదాపు రూ. 10లక్షలు అప్పు అయింది. అప్పు ఇచ్చిన వాళ్లు చెల్లించాలని ఒత్తిడి చేశారు. దీంతో రైతు తన పొలాన్ని కౌలుకు ఇచ్చి రెండేళ్ల క్రితం తాను ఎన్నెకండ్ల గ్రామం వదలి కర్నూలుకు చేరుకున్నాడు. అక్కడ సోమేశ్వరరెడ్డి, భార్య రోశమ్మ కూరగాయల వ్యాపారం చేసుకొని జీవనం సాగించారు. అందులోను అప్పులే మిగిలాయి. దీంతో కర్నూలులో కూడా ఉండలేక నాలుగు నెలల క్రితం భార్య రోశమ్మ సొంతూరు పెండేకల్లు చేరుకున్నారు. అక్కడ కొన్ని రోజులు ఉన్నారు. నాలుగు రోజుల క్రితం సోమేశ్వరరెడ్డి ఒక్కడే ఎన్నెకండ్లకు చేరుకున్నాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. పక్కింటి వారు తలుపులు తెరిచి చూడగా సోమేశ్వరరెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు


కేశన్న(ఫైల్)

ఎమ్మిగనూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎమ్మిగనూరు-ఆదోని 164 జాతీయ రహదారిలో నవోదయ విద్యాలయం సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోడబండ గ్రామానికి చెందిన వడ్డె కేశన్న(58) మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన రామకృష్ణ తీవ్రగాయాల పాలయ్యాడు. బోడబండ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కేశన్న, రామకృష్ణ మోటారు సైకిల్‌పై ఎమ్మిగనూరులో పని ముగించుకొని స్వగ్రామానికి బయల్దేరారు. నవోదయ సమీపంలో పరమాన్‌దొడ్డి అడ్డరోడ్డు దగ్గర ఎమ్మిగనూరు నుంచి ఆదోనికి వెళ్తున్న కారు వేగంగా మోటార్ సైకిల్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో కేశన్న, రామకృష్ణ ఎగిరిపడ్డారు. దీంతో కేశన్న, రామకృష్ణలకు తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన కేశన్న చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదానికి కారుషణమైన కారు ఆదోనికి చెందిన బీజేపీ నాయకుడిదని తెలిసింది. రూరల్ పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు


నిందితుడిని చూపుతున్న సీఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్

కోసిగి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మామను గొంతు నులిమి హత్య చేసిన అల్లుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం కోసిగి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈ నెల 17వ తేదీన కోసిగి మండల పరిధిలోని దుద్ది గ్రామంలో మామ గోవిందయ్యను చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన అల్లుడు కొలిమి నరసింహులు మద్యం మత్తులో గొంతు నులిమి హత్య చేశారు. మృతుడి భార్య తిప్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నరసింహులును అరెస్టు చేశారు. మామ గోవిందయ్య అల్లుడు నరసింహులును తిట్టి చెంపపై కొట్టగా ఆవేశంతో ఊగిపోయి నరసింహులు హత్య చేశాడు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ ఈశ్వర్‌రావు, కానిస్టేబుల్స్ లక్ష్మినారాయణ, మునిస్వామి, బాలకృష్ణ ఉన్నారు.

విధుల నుంచి సిబ్బంది తొలగింపు

ఆదోని రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగలాపురం అంగన్‌వాడీ నెం.2లో విధులు నిర్వహిస్తున్న కార్యకర్త పుష్పావతి, సహాయకురాలు అయ్యమ్మను కలెక్టర్ సిరి ఉద్యోగాల నుంచి తొలగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 10వ తేదీ అంగన్‌వాడీ సెంటర్లలో మధ్యాహ్న భోజనం తిని 10 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో పూర్తి అస్వస్థతకు గురయ్యారు. వీరిలో వైశాలి, సుదర్శన్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. విచారణ చేపట్టి ఐసీడీఎస్ పీడీ విజయ నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. నాణ్యమైన భోజనం వడ్డించకపోవడం, అంగన్‌వాడీ సెంటర్ అపరిశుభ్రంగా ఉండడం, మెనూ ప్రకారం వండకపోవడంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని కార్యకర్తను, సహాయకురాలిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఆదోని సీడీపీఓ డిల్లీశ్వరి తెలిపారు.

చెస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలు

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా బాలికలు అండర్-19 విభాగంలో రెండో స్థానం సాధించి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు డా.సురేష్‌బాబు, డీఈఓ జి.లాలెప్ప, ఆర్‌ఐఓ శామ్యూల్ పాల్, డీఈఓ శంకర్ నాయక్, డీఐఈఓ ఉమ్మడి జిల్లాల ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ డీసీఓ డా.ఐ.శ్రీదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవేంద్ర ఈ సందర్భంగా బాలికలను అభినందించారు.

దేవుని మాన్యంలో కమర్షియల్ కాంప్లెక్స్

- లక్ష్మీ జగన్నాథస్వామి భూమిలో అక్రమ నిర్మాణాలు
- మొద్దునిద్రలో దేవదాయశాఖ అధికారులు


దేవుని మాన్యంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం

కల్లూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, దేవదాయశాఖ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఖాళీ స్థలాలు, ప్రభుత్వ భూములు కనపడితే చాలు ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లతో వెంచర్లు వేసి పేద, మధ్యతరగతి ప్రజలకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఏకంగా ప్రభుత్వ, దేవుని ఆస్తులకు శఠగోపం పెడుతున్నారు.

లక్ష్మీ జగన్నాథ స్వామి మాన్యంలో..

కల్లూరు మండలం దూపాడు లక్ష్మీజగన్నాథస్వామికి సర్వే నెంబరు 60లో 6.65 ఎకరాల భూమి ఉంది. అందులో 42 సెంట్లు జాతీయ రహదారి విస్తరణలో పోయింది. అనంతరం రెవిన్యూ అధికా రులు దేవుని మాన్యం సబ్ డివిజన్ చేసి సర్వే నెంబరు 60-1లో ఖాతా నెంబరు 426లో 6.23 ఎకరాలు దేవస్థానం పేరున, సర్వే నెంబరు 60-2లో 42 సెంట్లు జాతీయ రహదారి పేరిట ఆన్‌లైన్ చేశారు.

ఏమార్చి మాన్యం భూమి రిజిస్ట్రేషన్

ప్రభుత్వ, వక్ఫ్, దేవని మాన్యం భూముల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయరాదు. కుట్ర పూరితంగా కొందరు 2022లో కల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వే నెంబరు మార్చి (60-3)అక్రమంగా డాక్యుమెంట్ నెం:10213-2022న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. సమాచారం తెలుసుకున్న దేవదాయశాఖ అధికారులు జాతీయ రహదారి పక్కన అక్రమంగా చేస్తున్న నిర్మాణాలను నిలిపివేశారు. దేవుని మాన్యం భూమిగా నిర్ధారించుకుని స్వాధీనం చేసుకున్నారు.

గుట్టుచప్పుడు కాకుండా కమర్షియల్ కాంప్లెక్స్..

ఆక్రమణకు గురైన లక్ష్మీజగన్నాథస్వామి భూములను కాపాడటంలో దేవదాయశాఖ అధికారులు వైఫల్యం చెందారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న విలువైన స్థలంలో గుట్టుచప్పుడు కాకుండా ఆక్రమణదారులు కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నా మొద్దునిద్రలో జోగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇసుక తరలించి బహిరంగంగా నిర్మాణం చేస్తున్నా అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. ఆక్రమణదారులతో బేరం కుదుర్చు కుని ఆ దిశగా తొంగి చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దేవుని మాన్యం భూమిని కాపాడాలని కోరుతున్నారు.

ఆక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

గతంలో దేవుని మాన్యం భూముల్లో ఆక్రమణలు నిలిపి, స్వాధీన చేసుకున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఈఓ దినేష్‌ను పరిశీలనకు పంపి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుంటా. అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టపరమైన చర్యలుంటాయి. **-సుధాకర్‌రెడ్డి. దేవదాయశాఖ సహాయ కమిషనర్**

కేఎంసీ మైదానాన్ని కాపాడుకుంటాం

- ప్రిన్సిపాల్‌కు జూనియర్ డాక్టర్ల వినతి పత్రం


ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న జూనియర్ డాక్టర్లు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ప్రధానమైన కర్నూలు మెడికల్ కాలేజీ గ్రౌండ్‌ను కాపాడుకుంటామని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మను కలిసి అసోసియేషన్ నాయకులు డా.రాఘవేంద్ర, డా.అశోక్ రెడ్డి, డా.జశ్వంత్ రెడ్డి, డా.నవ్య, డా.కావ్య నేతృత్వంలో 70 మంది వైద్య విద్యార్థులు వినతి పత్రం సమర్పించారు. వీరికి ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం మద్దతు ప్రకటించింది. గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు దళారులు అల్యూమ్ని ట్రస్టు పేరుతో కాలేజీ గ్రౌండ్‌లో మల్టీ యూటిలిటీ సెంటర్ అండ్ నాలెడ్జ్ సెంటర్ పేరుతో ప్రహరీ వద్ద భవన నిర్మాణానికి 2021లో అనుమతి తెచ్చుకోగా తాము వ్యతిరేకించామన్నారు. ఇప్పుడు మరలా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని దళారుల నుంచి కాపాడి న్యాయం చేయాలని ప్రిన్సిపాల్‌ను వారు కోరారు. ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.బ్రహ్మాజి మాస్టర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు కాలేజీ గ్రౌండు కీలకమని, నాలెడ్జ్ సెంటర్ నిర్మాణంతో ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, వాకింగ్ ట్రాక్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. నాలెడ్జ్ సెంటర్‌కు తాము వ్యతిరేకం కాదని, కాలేజీ ఆవరణంలో ఎక్కడైనా కట్టుకోవచ్చునన్నారు. ఏపీజీడీఏ వైద్యుల సంఘం నాయకుడు డా.విజయశంకర్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యాచారాలు, హింసకు వ్యతిరేకంగా పోరాడుదాము

- ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల


మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల

కర్నూలు న్యూసిటీ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హింసకు వ్యతిరేకంగా పోరాడుదామని ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల పిలుపునిచ్చారు. మంగళవారం హింస వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐద్వా జిల్లా కమిటి అధ్వర్యం లో సుందరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షురాలు శ్యామల అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ మహిళలపై వయసుతో సంబధం లేకుండా దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. చీకటి పడితే చాలు చిన్నపిల్లల నుంచి ముసలి వారి దాకా మహిళలు బయట స్వతంత్ర్యంగా తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. భవిష్యత్తులో మహిళల రక్షణ కోసం, మహిళలపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు, అత్యాచారాలు, హింసకు వ్యతిరేకంగా ఐద్వా చేపట్టే కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కే.అరుణ, కోశాధికారి సుజాత, నగర కార్యదర్శి కుమారి, సభ్యులు సావిత్రి, వేణి, రాధమ్మ, ఉమా, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ పదవికి దరఖాస్తు చేసుకోండి

- ఏఐసీసీ పరిశీలకుడు హెచ్‌సీ యోగేష్


మాట్లాడుతున్న ఏఐసీసీ సభ్యుడు యోగేష్

కర్నూలు అర్బన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష(డీసీసీ) పదవికి ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ కేంద్ర కమిటీ పరిశీలకుడు హెచ్‌సీ యోగేష్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐసీసీ సభ్యుడు సాకే శంకర్‌తో కలిసి మాట్లాడారు. కొత్త డీసీసీని ఎన్నుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ నుం చి అవకాశం ఇచ్చిందని, పార్టీలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అసెంబ్లీ నియోజ కవర్గాలకు వెళ్లి నాయకులను కలుస్తామని తెలిపారు. ప్రతి ఒక్కకాంగ్రెస్ మెంబరు, గ్రామ, మండల, జిల్లాస్థాయి నాయకులను కలుస్తామని పెర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులను, అనుబంధ సంఘాల నాయకులకు సైతం అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి అధిష్ఠానానికి నివేదిక సమర్పిస్తామన్నారు.. 26న కోడుమూరు, గూడురు, 27న పత్తికొండ, ఆలూరు, 28న ఆదోని ఎమ్మిగనూరు, 29న మంత్రాలయం నియోజకవర్గాల్లో పర్యటిస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ డీసీసీలు సుధాకర్‌బాబు, బాబురావు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగా మారిన కులుమాల కుంట నీరు



నల్లగా మారిన కులుమాల కుంట నీరు.. రంగు మారిన నీటిని చూపుతున్న గ్రామస్థులు

- ఆందోళనలో గ్రామస్థులు

గోనెగండ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కులుమాల గ్రామంలోని నీటి కుంటలోని నీరు మూడు రోజులుగా నల్లగా రంగు మారడంతో ఆ నీటి పట్ల గ్రామస్థులు, పశువుల యజమానులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివార్ల ఉన్న నీటి కుంటకు ఎల్లెల్సీ నుంచి నీటిని సరఫరా చేస్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నీరు నల్లగా మారడంతో పాటు దుర్గంధం వస్తుంది. పశువులు ఈ నీటిని తాగితే మృతి చెందే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైన గిట్టని వారు నీటిలో విషంకు సం బంధించిన మందులు కలిపారా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుంట పక్కనే గ్రామానికి తాగునీరు అందించే బోర్లు ఉన్నాయి.

గ్రామస్థులు గ్రామ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు నీటిని ల్యాబ్‌కు తీసుకువెళ్లి పరీక్షలు చేస్తున్నట్లు తెలిసింది. కుంటలో ఉన్న నీటిని మంచినీటిగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వలస కూలీ ఇంట్లో చోరీ

- నాలుగు తులాల బంగారు, 100 తులాల వెండి అపహరణ


దొంగలు ధ్వంసం చేసిన బీరువా

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బతుకు తెరువు కోసం వలసలు వెళ్లిన కూలీ ఇంట్లో చోరీ జరిగింది. కూతురు వివాహం కోసం దాచుకున్న సొమ్మును గుర్తు తెలియని దొంగలు అపహరించినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. గోనెగండ్లలోని లక్ష్మిపేట కాలనీకి చెందిన వడ్డే రంగన్న, నాగలక్ష్మి కూలీపనులు చేసుకుం టూ బతుకుదెరువుకోసం వలసలు వెళ్లి జీవనం సాగించేవారు. వీరి కూతూరు ఉషాకు వివాహం చేసేందుకు గాను గత నెల 21వ తేదీన నిశ్చితార్థం చేశారు. పెళ్లికి కావాల్సిన బంగారు, వెండి, కొంత డబ్బును జమ చేసుకొని ఇంట్లో దాచుకున్నారు. కుమార్తె పెళ్లి డబ్బులు కావాల్సి ఉండటంతో ఈనెల 4వ తేదీని ఇంటికి తాళం వేసి తిరుపతికి వలస వెళ్లారు. గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో దాచుకున్న నాలుగు తులాల బంగారు, 100 తులాల వెండిని దొంగలించారు. పెళ్లి దగ్గర పడుతుండటంతో రంగన్న కుటుంబసభ్యులు సోమవారం రాత్రి గోనెగండ్లకు చేరుకున్నారు. ఇంటి కి చేరుకోగానే ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం చూసి అవాక్కయ్యారు. అలాగే ఇంట్లోకి వెళ్లి చూడగా బీరును పగలగొట్టి అందులో దాచుకున్న బంగారు, వెండి దొంగలు దోచుకెళ్లినట్లు గుర్తించారు. బతుకుతెరువు కోసంవెళ్లి కుతూరు పెళ్లి కోసం దాచుకున్న సొమ్ము చోరీకి గురికావడం తో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధికి సహకరించండి

- కేంద్ర మంత్రిని కలిసి మంత్రి టీజీ భరత్


కేంద్రమంత్రితో టీజీ భరత్

కర్నూలు అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పారిశ్రాభివృద్ధికి సహకరించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. మంగళవారం డిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ శ్రీ వైష్ణవ్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కుల పోటీ తత్వాన్ని పెంచడానికి ఓర్వకల్లు, శ్రీ సిటి వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి భరత్ తెలిపారు. కర్నూలు నుంచి విజయవాడకు నేరుగా రైలు సౌకర్యం కల్పించాలని, విద్యార్థులు రోజు వారీ ప్రయాణికులు, వ్యాపార వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించినట్లు తెలిపారు. ఇందుకు కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి, పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

పెద్దాసుపత్రి ఓపీ విభాగాల తనిఖీ


ఓపీ విభాగాన్ని తనిఖీ చేస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం ఉదయం పలు విభాగాల ఓపీలను హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లు అకస్మికంగా తనిఖీ చేశారు. జనరల్ మెడిసిన్, ఆర్థో, సర్జరీ, ఈఎన్‌టీ, సైక్రియాట్రి, గైనిక్, పిడియాట్రిక్, సూపర్ స్పెషాలిటీని తనిఖీ చేశారు. ఈ-హాస్పిటల్ నమోదు, ఓపీ రికార్డులు, యుహెచ్‌ఐడీ నెంబర్ నమోదు తప్పనిసరిగా చేయాలని వైద్యులు, నర్సింగ్ సిబ్బందినిఆదేశించారు. ఓపీల్లో తప్పకుండా రోగికి సంబంధించిన మాడ్యుల్ వివరాలు నమోదు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

పేద విద్యార్థులకు అండగా ఉంటాం : శిల్పా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

బండిఆత్మకూరు, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యనభ్యసించాల్సిన పేద విద్యార్థులకు వైసీపీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దదేవళాపురం గ్రామంలో వేడుక కార్యక్రమానికి హాజరయ్యారు. శిల్పా మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. వెంట శిల్పా భువనేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు శివలింగం, విక్రమసింహానాయక్, చిన్నన్న, నాగేశ్వరరావు, నారాయణనాయక్, గోపాల్, దుబ్బన్న, లక్ష్మన్న, రమణ పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలి

నంద్యాల టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళ, బాలికలు ఆత్మరక్షణ విద్యను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని మహిళా స్టేషన్ సీఐ జయరాములు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో శక్తి టీం ఆధ్వర్యంలో బాలికలకు శక్తి యాప్, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపద సమయంలో 112ను కాల్ చేయాలన్నారు. సైబర్ నేరాలపై 1930కు కాల్ చేసి తక్షణ సాయం పోందవచ్చునన్నారు. కార్యక్రమంలో సిబ్బంది చాంద్‌బాషా పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ జయరాములు

నంద్యాల టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి అని నంద్యాల ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా తెలిపారు. మంగళవారం స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీడియోలు చిత్రాలు రూపంలో ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శేఖర్, పట్టాబి, అలాం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చునని ఆత్మకూరు డీఎస్పీ రామాంజీనాయక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాతబస్టాండ్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ సీఐ రాము, ఎస్ఐ నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు మాక్ పోలింగ్

ఆత్మకూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవానంద్ మాట్లాడుతూ.. ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు రాజ్యాంగ విలువలతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థను వివరించేలా మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే గెలుపొందిన అభ్యర్థికి డిక్లరేషన్ ఇచ్చే ప్రక్రియను చేపట్టినట్లు చెప్పారు.

నైట్ డ్యూటీ నుంచి మినహాయించాలి



ఆత్మకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు చేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఆత్మకూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయుల పెండింగ్, సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలని, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని, 30శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ప్రదీప్‌కుమార్‌, హనుమంతు, చంద్రశేఖర్, కలిముల్లా, హుస్సేన్‌సాహెబ్, రషీద్, ఖాజా, మీర్ ఇబ్రహీం ఉన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటాలి

ఆత్మకూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడల్లో నంద్యాల జిల్లా జట్టు సత్తా చాటాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆకాంక్షించారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలోని కేవీకే స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బాలబాలికల విభాగంలో ఖోఖో క్రీడకు సంబంధించి 10రోజుల పాటు క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పీల్ మున్నా తదితరులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే ముస్లింల సంక్షేమం



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ముతవల్లీల సంఘం పెద్దలు

ఆత్మకూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలోనే ముస్లింల సంక్షేమం సాధ్యపడుతోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఇటీవల మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లు, మోజన్‌లకు ఏడాదికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను మంజూరు చేయడం పట్ల మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మసీద్ ముతవల్లీల సంఘం వారు ఆయన్ని మర్యాదపూర్వకం కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం పెద్దలు నూర్‌బేగ్, మోహిద్దిన్, షఫివుల్లా, కమాల్‌సా, సలాంబాషా, నాయకులు కలిముల్లా, అబ్దుల్లాపురం బాషా, అలిహుసేన్, ముర్తుజా, నూర్, పస్పీల్‌మున్నా, నబిరసూల్ తదితరులు ఉన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మిడుతూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తు కార్యచరణ నిర్ధారించుకోవాలని డాక్టర్ తిరుపతి అన్నారు. మంగళవారం మిడుతూరు ఏపీమాడల్ స్కూల్‌లో వైద్య అధికారి తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు చంద్రకళ, వైద్య సిబ్బంది ముర్తుజావలి పాల్గొన్నారు.

రైతన్న సేవలో కూటమి ప్రభుత్వం



జూటూరులో రైతులకు
కరపత్రాలను రైతులకు అందిస్తున్న ఎమ్మెల్యే..



ఏ కోడూరులో రైతులకు వివరిస్తున్న
టీడీపీ నాయకుడు వడ్డు మధుసూదన్‌రెడ్డి



అబ్దుల్లాపురంలో రైతులకు పత్రాలను అందజేస్తున్న
ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



మహానందిలో 'రైతన్న మీ కోసం'లో
పాల్గొన్న ఎంపీపీ యశస్విని

పాములపాడు, నవంబర్ 25 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పంచ సూత్రలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మండలంలోని జూటూరు గ్రామంలో టీడీపీ నాయకులు నాయిని క్రిష్ణయ్య, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, గోవిందు, వెంకటేశ్వరరావు మధు రామస్వామి, సావిత్రమ్మలతో కలిసి రైతన్నల ఇంటి వద్దకు వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హరినాధరెడ్డి, రాముచౌదరి, బాస్కర్‌రెడ్డి, ఏసేపు, అలీబాష, నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి అర్జున్‌గౌడ్, మండల అధికారులు పాల్గొన్నారు.

నాయకులతో కలసి సమస్యలు పరిష్కరించాలి : మండలంలోని నాయకులు, అధికారులు సమన్వయంతో ఆయా గ్రామాలలోని సమస్యలను పరిష్కరించి గ్రామాల అబివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి సమయా పాలన పాటించి ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అన్నారు. స్థానిక సచివాలయం ను తనిఖీ చేసి అటెండెన్స్ రిజిష్టర్‌ను పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొత్తపల్లి: మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్పు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి అమీరున్నిసా బేగం సూచించారు. మంగళవారం మండలంలోని వీరాపురం, గువ్వలకుంట్ల గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఏవోతో పాటు తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహానంది: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీకోసం రైతన్న వారోత్సవాలు ప్రారంభించిందని ఎంపీపీ యశస్విని తెలిపారు. మంగళవారం మండలంలోని మహానంది గ్రామంలో మండల వ్యవసాయాధికారి నాగేశ్వరెడ్డి ఆధ్వర్యంలో మీ కోసం వారోత్సవాలను కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతన్న సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి రైతు కుటుంబం ఇంటికి తిరిగి ప్రభుత్వం అందచేస్తున్న సహాయ సహకారాలను వివరించారు. అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద రెండో విడత రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు రైతుల ఖతాల్లోకి ఈనెల 21న జమ చేయడం జరిగిందని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి నరాల చంద్ర మౌళీశ్వరరెడ్డితో పాటు టీడీపీ నాయకులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: అన్నదాతల అభివృద్దే టీడీపీ ధ్యేయమని టీడీపీ నాయకుడు వడ్డు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏ కోడూరు గ్రామంలో ఆయన ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ కింద రూ.20వేల సహాయం అందిస్తామని చెప్పి, అందులో భాగంగా రెండు విడతలుగా ఇప్పటికి రూ.14వేల సహాయం అందజేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వెలుగోడు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు రైతు కుటుంబాలను కలిసి ప్రభుత్వ రైతులకు అందచేస్తున్న పలు పథకాల గురించి రైతులకు తెలియచేశారు.. ప్రభుత్వం ఆర్థిక నష్టాలలో ఉన్న ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంగాల క్రిష్టారెడ్డి, రఘుస్వామిరెడ్డి, జాకీరు హుస్సేన్, మండల అధికారులు పాల్గొన్నారు.

గడివేముల: రైతుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని దుర్వేసి గ్రామంలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన లేఖను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాణ్యం మార్కెట్‌యార్డ్ చైర్మన్ అంగజాల గీత, పాణ్యం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కృష్ణయాదవ్, టీడీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, వడ్డు లక్ష్మీదేవి, శ్రీనివాసయాదవ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర పవిత్రతకు భంగం కలిగించొద్దు



చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల మల్లన్నను దర్శించుకునేందుకు వచ్చే యాత్రికుల ఆధ్యాత్మిక మనోభావాలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని 1వ పట్టణ సీఐ ప్రసాదరావు హెచ్చరించారు. మంగళవారం టోల్‌గేట్ వద్ద విధులు నిర్వహించే పోలీస్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి కీలక సూచనలు ఇచ్చారు. రోజుకు మూడు షిఫ్టులుగా ఉండే టోల్ చెకింగ్ విధులలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రధానంగా నిషేధిత వస్తువులైన మద్యం, మాంసం, గుట్కా వంటి మత్తు పదార్థాలు, అన్యమత చిహ్నాలు, గ్రంధాలు, వస్త్రధారణతో క్షేత్ర ప్రవేశం చేయరాదని, భక్తులలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అనుమానిత వ్యక్తుల కదలికలను వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

మహానంది, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో ఆధ్యాత్మిక భావం పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆధ్మాత్మిక ప్రసంగాలు ఇస్తున్నట్లు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త గాయత్రి మాతాజీ అన్నారు. మంగళవారం సాయంత్రం మహానంది ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాదవసంఘం నాయకులు శాల్వతో సన్మానించి స్వామివారి మెమెంటోను అందజేసారు. కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ సభ్యురాలు విజయగౌరి, తెలుగునాడు యూనియన్ రాష్ట్ర నాయకుడు నాగన్న,తెలుగుగంగ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చింతం క్రాంతికుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి



వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డైరెక్టర్

నంద్యాల హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థిలో క్రీడాస్ఫూర్తిని నింపుతూ ఉత్తమ క్రీడాకారులుగా తయారుచేసే సత్తా వ్యాయామ ఉపాధ్యాయులకే ఉందని గురురాజ ఇంగ్లీష్‌మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలిరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ వ్యాయామ విద్యాపితామహుడు హ్యారీక్రోపక్ జయంతి సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పక్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న 15మంది వ్యాయామ ఉపాధ్యాయులను షేక్షావలిరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు చిరంజీవిరెడ్డి, తిరుపతిరెడ్డి, సుబ్బయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

క్షేత్రంలో పర్యావరణ రక్షణకే పెద పీట: ఈవో

శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల క్షేత్ర పరిధిలో పర్యావరణ పరిరక్షణ చేయుటలో భాగంగా ప్లాస్టిక్ ఆధారిత వస్తువులను పూర్తిగా నిషేధించేందుకు శ్రీకారం చుడుతున్నట్లు ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. మంగళవారం ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఈవో మాట్లాడుతూ క్షేత్ర పరిధిలోని వర్తక వ్యాపారులందరూ చెత్తబుట్టలను వినియోగించెందుకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా హోటళ్లు, టీస్టాల్‌లు, ఫుట్‌పాత్ వ్యాపారస్థులు వాడుతున్న ప్లేట్లు, గ్లాసులను తడిపొడి చెత్తలుగా వేరుచేస్తూ ఉంచేలా సూచనలివ్వాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ క్యారిగ్యాగ్, గ్లాసులు, పేట్లను వినియోగించినవారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఇంజనిరింగ్, రెవెన్యూ అన్నప్రసాదవితరణ, పారిశుధ్య విభాగాధిపతులు పాల్గొన్నారు.

27న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

నంద్యాల హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతులకు ఈ నెల 27న జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎంఎస్‌రాజు మంగళవారం తెలిపారు. డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా అథ్లెటిక్స్, బాడ్మింటన్ (మహిళా, పురుషులు), పవర్ లిఫ్టింగ్, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలు అయ్యలూరుమెట్టలోని నవజీవన్ స్పెషల్ స్కూల్‌లో నిర్వహిస్తామని చెప్పారు.

సర్దార్ వల్లాబాయి పటేల్ సేవలు ఎనలేనివి



ర్యాలీ చేస్తున్న దృశ్యం

వెలుగోడు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : భారతదేశ తొలి ఉప ప్రదాని, తొలి హోం మినిస్టర్ ఉక్కు మనిషి భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ ఎనలేనివి అని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మై భారత్, మేర యువభారత్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ యువర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో బ్రహ్మం నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిక్‌ఖాన్, నాగేశ్వరరావు, మదుగౌడు, సుబ్బయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్‌పై అవగాహన

నంద్యాల హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల సంయుక్త నిర్వహణలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. కళాశాల విద్యావిభాగం డీన్ ఏఎస్ ప్రగతి కార్యక్రమాన్ని ప్రార్థనాగీతంతో ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ జి.రామకృష్ణారెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం పి.నరసింహారావు, చీఫ్ మేనేజర్ జి.రాజశేఖర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ డివిజ్, శ్రీకాంతరెడ్డి పాల్గొన్నారు.


భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి



విద్యార్థులకు భూసార పరీక్షలపై
అవగాహన కల్పిస్తున్న డీడీఏ మద్దిలేటి

మహానంది, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని నంద్యాల జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మద్దిలేటి తెలిపారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆవరణలో విద్యార్థులకు భూసార ఆరోగ్యంపై శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. డీడీఏ మాట్లాడుతూ నేల ఆరోగ్యం పెంచుకోవడానికి సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు విరివిగా ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో బీటీఎం ఉమామహేశ్వరి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించండి



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న వ్యాపారులు

నంద్యాల రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి కింద వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు జీవనోపాది కల్పించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నూనెపల్లెకు చెందిన నాయకులు మంత్రిని కలసి వినతి పత్రం అందజేశారు. నూనెపల్లె, కోవెలకుంట్ల బ్రిడ్జి కింద పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరారు, ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు తోట మద్దులు, శ్రీనివాసమూర్తి, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, టీడీపీ నాయకులు మిద్దెహుసేన్, శివశంకర్‌యాదవ్, గుద్దేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద నుంచి రక్షించండి

కొత్తపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని వీధి కుక్కల బారీ నుంచి ప్రజలకు, పశువులకు రక్షణ కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యేసురత్నం, మండల కార్యదర్శి నక్క స్వాములు అధికారులను కోరారు. మంగళవారం వారు కొత్తపల్లిలో మాట్లాడుతూ మండలంలోని సింగరాజుపల్లి, లింగాపురం, శివపురం, గోకవరం, తదితర గ్రామాల్లో వీధి కుక్కలు అధికమై ప్రజలపైన, పశువులపైన దాడి చేస్తున్నాయన్నారు. మంగళవారం యోహాన్ చెందిన ఆవు కూడా కుక్క కాటుక గురై రేబిస్ వ్యాదికి గురై మృతి చెందినట్లు చెప్పారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ఇబ్బందులకు గురి చేస్తున్న గ్రామ కుక్కలను అటవి ప్రాంతంలో వదలాలని వారు అధికారులను కోరారు.

27న వాహనాల వేలం

నందికొట్కూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖలో వివిధ కేసుల్లో సీజ్ అయిన వాహనాలను 27న వేలం వేస్తున్నట్లు ఆశాఖ సీఐ రామాంజనేయులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు వివిధ కేసుల్లో సీజ్ అయిన 7 వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పరికరాల కోసం దివ్యాంగులకు పరిశీలన

- ఐఈఆర్టీ డీసీవో జగన్‌మోహన్‌రెడ్డి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నందికొట్కూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ పరికరాల కోసం 105 మంది దివ్యాంగ చిన్నారులు హాజరైనట్లు ఐఈఆర్టీ జిల్లా కో ఆర్డినేటర్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో సి.ఎస్.ఐ చర్చి ప్రాంగణంలో మంగళవారం సమగ్ర శిక్ష ఆలింకో ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత పరికరాల కోసం నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా కో ఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ డీసీవో శ్రీనివాసులు, ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్ ప్రసన్న కుమార్‌లు హాజరయ్యారు. జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ నందికొట్కూరు, జూపాడుబంగ్లా, మిడ్తూరు, పగిడ్యాల, గడివేముల మండలాలకు చెందిన దివ్యాంగులు శిబిరానికి హాజరయ్యారన్నారు. చిన్నారులకు ఏమేమి పరికరాలు కావాలో డాక్టర్లు ధృవీకరించిన తర్వాత వాటిని అప్లోడ్ చేసి, పరికరాలు వచ్చాక పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డా.ప్రియవర్మ, తివారిచ ఆడియాలజిస్ట్ బాబు, ఫిజియోథెరపిస్టులు శ్రీధర్, కృష్ణప్రియ, సమగ్ర శిక్ష సిబ్బంది రవి, విజయ కుమారి, పరిమళ, మియాబాషా, అరుణ, షహనాజ్ పాల్గొన్నారు.

ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావాలి

- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి



మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

నందికొట్కూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి రంగంలో మహిళలు ముందుకు వస్తేనే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం, ఆ రాష్ట్రం, ఆదేశం అభివృద్ధి చెందుతోందని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం పట్టణంలోని బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న సమావేశ భవనంలో అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీ శక్తి దివాస్ మరియు ఝాన్సి లక్ష్మీబాయి జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో పట్టణ సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సాయిరాం కళాశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, ఏబీవీపీ నాయకులు భాను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఫాదర్ సురేష్

ఆత్మకూరురూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాదుకు చెందిన డివైన్ వర్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ సంస్థ రెవరెండ్ ఫాదర్ సురేష్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు 20 సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత కుమారి, పాఠశాల కమిటీ కో ఆప్టెడ్ మెంబర్ రాజేంద్రారెడ్డి,విద్యాకమిటి చైర్మన్ ఏరువ రమణారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ, గాలిబ్,పుష్పలత, స్నేహలత, ఫరీదాబాను పాల్గొన్నారు.

భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలి

- జాయింట్ కలెక్టర్ కార్తీక్

నంద్యాల, నూనెపల్లి 25 (ఆంధ్రజ్యోతి) : డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన మధ్యాహ్న బడి భోజన పథకంపై సంబంధిత అధికారులతో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పథకంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కోడిగుడ్లు సకాలంలో పాఠశాలలకు సరఫరా చేసేటట్లు చూడాలని, డ్యామేజ్ ఉన్న, అన్సైజ్ గుడ్లను వెనక్కి పంపించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో జనార్ధన్‌రెడ్డి, ఎంఈవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు హోటళ్లలో విస్తృత తనిఖీలు



ఆత్మకూరులోని హోటళ్లలో తనిఖీలు చేస్తున్న ఆహార భద్రత అధికారులు

ఆత్మకూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని పలు హోటళ్లలో మంగళవారం ఆహార భద్రతా అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'ముక్క మంచిదేనా' కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా పట్టణంలోని పలు హోటళ్లలో జిల్లా ఆహార భద్రతా అధికారి వెంకటరాముడు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఖాశీం వలి, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు సోదాలు నిర్వహించారు. పట్టణంలోని అతిధి, మహి, నాగమణి హోటళ్ల నిర్వాహకులకు పలు కారణాల రీత్యా నోటీసులు జారీ చేశారు. అలాగే ఆంధ్రా స్పైసీ హోటల్ నిర్వాహకులు ఆహార పదార్థాల తయారీలో రసాయన రంగులు, టెస్టింగ్ సాల్ట్ వాడుతున్నట్లు అనుమానించి శాంపిల్స్‌ను సేకరించారు. అలాగే ఆయా హోటళ్లలో నిల్వ ఉంచిన సరుకులు, మాంసాన్ని పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన హోటళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వీరి వెంట స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవన్ తదితరులు ఉన్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

పీహెచ్‌సీల్లో ప్రసవాలు పెరగాలి

డీఎంహెచ్‌వో వెంకటరమణ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

రుద్రవరం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని డీఎంహెచ్‌వో వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆలమూరు పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అమర్‌నాథరెడ్డి, నాగశ్రీజారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను వేగవంతం చేయండి

చాగలమర్రి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న సర్వేను వేగవంతం చేయాలని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో తాహిర్‌హుసేన్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో సిబ్బంది స్వామిత్వ పి-4, స్వర్ణపంచాయతీ, ఇంటి పన్నుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, యాజమాన్య హక్కు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు.

ప్రహరీ పనులు వేగవంతం: ఏఈ

చాగలమర్రి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక కస్తూర్బా పాఠశాల ప్రహరీ పనులు వేగవంతం చేస్తున్నట్లు ఎస్‌ఎస్‌ఏ ఏఈ మదార్‌వలి తెలిపారు. మంగళ వారం పాఠశాల వద్ద జరుగుతున్న ప్రహరీ పనులను ఆయన పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసంపూర్తిగా ఉన్న ప్రహరీ పనులు చేపట్టామన్నారు. భవన పనులు పూర్తికాగా మిగిలి ఉన్న రూ.4 లక్షల నిధులతో ప్రహరీ పనులు చేపట్టామన్నారు.

నేడు ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరం

డోన్ రూరల్, నవంబరు 25(ఆంధ్రజోతి): స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. 1-18 సంవత్సరాల వయసు గల ప్రత్యేక అవసరాలు గల వారు మాత్రమే అర్హులన్నారు.

అవుకు: ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామక్రిష్ణవేణి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపకరణాల నిర్ధారణ శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఎంపీడీవో మాట్లాడు తూ బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఎంఈవోలు శ్రీధర్‌రావు, వెంకటేశ్వరరెడ్డి, ఏవో శ్రీరాములు ఉన్నారు.

చాగలమర్రి: మండలంలోని ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా సహాయ ఉపకరణాలను అందించేందుకు ఈనెల 28న ఆళ్లగడ్డ ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో దివ్యాంగుల సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తారని ఎంఈవో అనూరాధ, ఐఈఆర్టీ జగదీష్ మంగళవారం తెలిపారు. ఈ శిబిరంలో దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.

విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి దగ్ధం

బేతంచెర్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో వరిగడ్డి విద్యుత్ తీగలకు తగిలి నిప్పంటుకుని దగ్ధమైంది. మంగళవారం సాయంత్రం బేతంచెర్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి అనే రైతుకు నంద్యాల మండలం ఏ.కోడూరు నుంచి ట్రాక్టర్‌లో వరిగడ్డి తీసుకుని వస్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో వరిగడ్డికి నిప్పంటుకుంది. చుట్టుపక్కల వారు స్పందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. వెంకటేశ్వరరెడ్డి అనే రైతుకు పశుగ్రాసం మంటల్లో కాలిపోవడంతో రూ.13వేలు నష్టం జరిగిందని బాధితుడు వాపోయారు.

మాక్ పోలింగ్‌పై అవగాహన

దొర్నిపాడు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చెన్నకేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్‌ఐ రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోను రాణించాలన్నారు. జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ నగిరి సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పచ్చదనం.. పరిశుభ్రతపై..

కోవెలకుంట్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం ఉదయం 10గంటలకు పొదుపు మహిళలకు పచ్చదనం.. పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీవో వర ప్రసాదరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పొదుపు లీడర్లు, బుక్‌కీపర్లకు గ్రామ పంచాయతీకి ఇద్దరు చొప్పున హాజరు కావాలని ఆయన తెలిపారు.

కాలనీల్లో వీధి లైట్ల ఏర్పాటు

కొలిమిగుండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని పలు కాలనీల్లో వీధి లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జినుగు శివరాముడు తెలిపారు. మంగళవారం పంచాయతీ సిబ్బంది సహకారంతో పలు కాలనీల్లో వీధి లైట్లు ఏర్పాటు చేసి మరికొన్ని వీధి లైట్లకు మరమ్మతులు చేశారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణం

చాగలమర్రి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రవణానక్షత్రం సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ఉభయదారులచే కల్యాణం జరుగుతుందని అన్నారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే చర్యలు

రుద్రవరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు
- గ్రామాల్లో 'రైతన్న మీ కోసం'

ఆళ్లగడ్డ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని నల్లగట్ల గ్రామంలో నిర్వహిస్తున్న రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. రైతన్న మీ కోసం కార్యకమం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏడీ విజయ్ కుమార్, మండల వ్యవసాయాధికారి కిషోర్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్ల: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గోవిందపల్లె, వీరారెడ్డిపల్లె గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ విజయశేఖర్, ఏవో సుధాకర్, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, తహసీల్దార్ విజయశ్రీ, సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

డోన్ రూరల్: మండలంలోని ధర్మవరం గ్రామంలో మంగళవారం సాయంత్రం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రైతు ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పథకాల గురించి ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ గ్రామ సచివాలయ సిబ్బంది వివరించారు. టీడీపీ నాయకులు సంజీవుడు ఉన్నారు.

బనగానపల్లె: రైతుల తలసరి ఆదాయం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని బనగానపల్లె మండల టీడీపీ అధ్యక్షుడు పీవీ. కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నందవరం గ్రామంలో ఎంపీడీవో నాగరాజు, మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. పీవీ. కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ పెట్టుబడితో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఎక్కువ దిగుబడులు సాధించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పండిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించేలా, , రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సందేశాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ అసిస్టెంట్లు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

చాగలమర్రి: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో తాహిర్‌హుసేన్, ఏవో రంగనేతాజీ అన్నారు. మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మద్దూరు, డి. వనిపెంట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రుద్రవరం: రైతులకు అండగా ప్రభుత్వం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని పారంభించిందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏవో సుమతి అన్నారు. మంగళవారం మండలంలోని యల్లావత్తుల, కోటకొండ, చిన్నకంబ లూరు గ్రామాల్లో పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగిటి రాజు, కార్యదర్శులు పాములేటి, నరసింహవర్మ, అరవింద్‌నాయక్, ఏఈవో రాజు పాల్గొన్నారు.

సంజామల: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మండల టీడీపీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ముదిగేడులో జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ ఉపాధ్యక్షులు వసుపల మహమ్మద్ పాల్గొన్నారు.

దొర్నిపాడు: రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి గోవిందనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో వ్యవసా యాధికారి ప్రమీల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. పశు వైద్యాధికారి చిన్నబాబు, గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేష్, గ్రామ పశుసంవర్ధకశాఖ సహాయకురాలు సుస్మిత, రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు



నందవరంలో 'రైతన్న మీ కోసం'లో పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షుడు పీవీ కుమార్‌రెడ్డి, అధికారులు



మద్దూరులో కరపత్రాలను చూపిస్తున్న అధికారులు, రైతులు

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

డీఎస్పీ శ్రీనివాస్

డోన్ టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం పట్టణంలో డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్మెంట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ.10వేలు జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా, రూరల్ సీఐ రాకేష్, ఎస్‌ఐలు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్, జగన్నాథ్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బనగానపల్లె: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని బనగానపల్లె పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్, రూరల్ సీఐ మంజునాథరెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం ఎస్పీ సునీల్‌షరాన్ ఆదేశాల మేరకు ప్రజలకు హెల్మెట్ల వాడకంపై వారు అవగాహన కల్పించారు. పట్టణంలో సీఐలు, పోలీసులు హెల్మెట్లు ధరించి మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

బేతంచెర్ల: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుంచి పాత బస్టాండు మీదుగా కొత్తబస్టాండు వరకు బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రమేష్‌బాబు, పోలీసులు పాల్గొన్నారు.



డోన్‌లో అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్





బేతంచెర్ల, బనగానపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐలు, పోలీసులు

డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయండి

మంత్రి నారా లోకేశ్‌ను కోరిన ఎమ్మెల్యే కోట్ల

డోన్ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. మంగళవారం మంగ ళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి డోన్ అభివృద్ధిపై చర్చించారు. ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్యాపిలిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు డోన్ పట్టణం లో రింగ్ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వీలైనంత త్వరగా అన్ని అంశాలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.



మంత్రి నారా లోకేశ్‌తో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి

సేవతోనే సంతృప్తి

టీడీపీ పట్టణ అధ్యక్షుడు టీఈ రాఘవేంద్ర గౌడు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీఈ రాఘవేంద్ర గౌడు

డోన్ టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవ చేయడంతోనే సంతృప్తి లభిస్తుందని టీఈ రాఘవేంద్ర గౌడు అన్నారు. మంగళవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు జన్మదినం సందర్భంగా కేశన్నగౌడు అభిమానులతో కలిసి రాఘవేంద్రగౌడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులకు, రోగులకు, గర్భిణులకు పండ్లు, ఫలహారం పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని పాతబస్టాండులో ప్రజలకు అన్నదానం చేశారు. ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే వాటి పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం టీఈ కేశన్నగౌడు స్వగృహంలో ఆయన అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుదర్శన్‌గౌడు, ఇమామ్ బాషా, ఆటో బాషా, అశోక్ కుమార్, ఓబులాపురం మనోహర్, రాముగౌడు, కూరగాయల ఉప్పరి తిమ్మప్ప, రంగస్వామి గౌడు, హరి, మల్యాల ప్రహ్లాద, మల్లి, లోకేశ్‌గౌడు, హుశేన్, వీరాంజి, రాజు, పాల్గొన్నారు.

కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

కొలిమిగుండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): అవినీతికి పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శులపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల నాయకులు సూర్యనారాయణ, బేకే నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శుల అవినీతిని వివరిస్తూ జిల్లా పంచాయితీ కార్యాలయంలో అధికారులకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ కార్యదర్శులు పేదల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

డోన్ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగిన 69వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీల్లో పట్టణంలోని శ్రీసుధ పాఠశాల విద్యార్థి యు.మహేష్ అండర్-14 విభాగంలో సత్తా చాటి విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్, పాఠశాల చైర్మన్ సుదర్శన్, డైరెక్టర్లు గుప్త, సూర్యనారాయణ, ప్రిన్సిపల్ మేరీ చార్లెస్ క్రీడాకారుడు యు.మహేష్‌ను, తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, మేరీ, మనోహర్, సురేష్‌లను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎలిజిబెత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

రుద్రవరం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ మహ్మద్‌రఫి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని ముత్తలూరు గ్రామంలో తల్లిదండ్రులకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ పిల్లలు పాఠశాలలు నుంచి వచ్చిన తరువాత ఇంటి వద్ద చదువుతున్నారా, లేదా అన్న అంశాలను సమీక్షించాలని సూచించారు. ఆయన వెంట ఎఎస్‌ఐ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం తగదు: సీపీఐ



మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి నారాయణ

డోన్ రూరల్, నవంబరు 25 (ఆంధ్రజోతి): ప్రజల ఆరోగ్యంతో చెలగాటం తగదని సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు నారాయణ, మోట రాముడు అన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. డోన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొందరు వైద్యులు తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారన్నారు. ఇటీవల కమలాపురం నుంచి ఓ మహిళ జ్వరం, ఆయాసం, దగ్గు, తలనొప్పితో బాధపడుతూ డోన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే అడ్మిట్ చేయించుకోకుండా జ్వరం మాత్రలు ఇచ్చి పంపించేశారని, బాధితురాలు ఆసుపత్రి బయటకు రాగానే స్పృహ తప్పి పడిపోయిందని అన్నారు. ఇందుకు సీపీఐ నాయకులు డాక్టర్ల నిర్లక్ష్యంపై నిలదీస్తే స్పందించి బాధితురాలికి వైద్య సేవలు అందించారని అన్నారు. కొత్తకోట గ్రామానికి చెందిన వ్యక్తి ప్రమా దానికి గురై ఆసుపత్రికి వస్తే అక్కడ డాక్టర్లు లేక ఎవరితో వైద్యం చేయిం చుకోవాలనే తెలియని పరిస్థితి కనిపించిందన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను వైద్య పరీక్షలు చేయకుండానే పరికరాలు లేవంటూ కర్నూలు పెద్దాసుపత్రికి రెఫర్ చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ అనుబంధ సంఘాల నాయకులు పుల్లయ్య, నాగరాజు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే చర్యలు: ఎంపీడీవో

ప్యాపిలి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పెద్దపూదిళ్ల ప్రాథమిక పాఠశాలలో ఆయన భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాల న్నారు. అనంతరం డిప్యూటి ఎంపీడీవో విద్యార్థులతో కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలపై స్పందించాలి : సీఐ

కొలిమిగుండ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సచివాలయ మహిళా పోలీసులు స్పం దించాలని కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు సూచించారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల సచివాలయ మహిళా పోలీసులతో సీఐ సమావేశాన్ని నిర్వహించారు.

కొత్త వంగడాల సాగుపై ఆసక్తి చూపాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకుడు చెన్నయ్య

ఉయ్యాలవాడ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కొత్త రకాల వంగడాల సాగుపై రైతులు ఆసక్తి చూపాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకుడు చెన్నయ్య సూచించారు. మంగళవారం బోడెమ్మనూరు గ్రామంలో రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పప్పు శనగలో కొత్త రకాలైన నంద్యాల 876, 810 రకం మేలైనవిగా ఉన్నాయ న్నారు. ఇవి తేమ బెట్టను తట్టుకునే సామర్థ్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏవోలు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రైతులు ఉన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

బనగానపల్లె, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిషేధానికి పట్టణ ప్రజలు పూర్తిగా సహకరించాలని టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇంకా కొందరు వ్యాపారులు, ముఖ్యంగా టీదుకాణం యజమానులు ప్లాస్టిక్ వాడుతుండం బాధాకరమన్నారు. ప్లాస్టిక్ కవర్లలో టీ తీసుకుపోయి తాగడం వల్ల క్యాన్సర్, థైరాయిడ్ తదితర దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడతారన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేధానికి టీ దుకాణాల యజమానులు సహకరించాలని ఆమె కోరారు.



మాట్లాడుతున్న బీసీ ఇందిరమ్మ

యువతను ఓటర్లుగా నమోదు చేయండి



బీఎల్‌వోలకు సూచనలిస్తున్న రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి

సంజామల, నవంబరు 25,(ఆంధ్రజ్యోతి): 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్ కుమార్‌తో కలిసి బీఎల్‌వో లతో సమావేశం నిర్వహించారు. ఆర్వో మాట్లాడుతూ 2022 ఓటర్ల జాబితా ప్రస్తుత ఓటర్ల జాబితా సరిచూసి మార్పులు చేర్పులుంటే చేయాలన్నారు. మరణించిన వారి పేర్లు ఓటరు జాబితాలో లేకుండా చూడాలని, ఓటరు జాబితాలో తొలగింపులు చేర్పులు మార్పులు ఏమైనా ఉంటే వేగవంతంగా చేసి జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

అవుకు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మాద్దామని హ్యాండ్స్ ఎన్జీవో ప్రివెన్షన్ యూనిట్ సభ్యురాలు శాంతి సోమవారం అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవుకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రంజిత్‌నాయక్, వెంకటయ్య, భవాని, సౌమ్యలత, హ్యాండ్స్ సిబ్బంది సరస్వతి, సుమలత, వరలక్ష్మి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

ఆళ్లగడ్డ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ రెడ్ రిబ్బన్ క్లబ్, ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మంగళవారం రోటరీ క్లబ్ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. స్థానిక ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎస్ మౌనిక, అఖిలాండేశ్వరిలు తృతీయ స్థానం సాధించారు. ఈ విద్యార్థులకు మూడు వేల నగదు, మొమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పోలేపల్లి సత్యనారాయణ, కార్యదర్శి ప్రకాష్, దేవిశెట్టి హరీష్‌బాబు, మల్లేశ్వరరెడ్డి, సురేష్ కుమార్, రత్నరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.